
మిగతా 2లో

## స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి



# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శనివారం 22 నవంబర్ 2025 | పేజీలు : 10

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మిగతా 2లో

యువత, విద్యార్థులు సహా ప్రతీ ఒక్కరి భవిష్యత్తు బంగారు భవిష్యత్తు కావాలంటే మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో శుక్రవారం డ్రగ్స్ నిర్మూలన అధికారులు పోలీసు సిబ్బందితో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావులు సమావేశం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రస్తుతం డ్రగ్స్, మత్తు పదార్థాల వాడకం పెరిగిపోతూ, మహమ్మారి లా సమాజాన్ని, యువతను చెడు మార్గం వైపు నడిపిస్తుందన్నారు.




మిగతా 2లో

## క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు మండల పరిధిలోని భానూరు గ్రామంలో ఆర్కే స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అండర్ 14, అండర్ 17 కబడ్డీ పోటీలను శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం శారీరక ధృఢత్వం లభిస్తుందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.



## జిల్లా ఇన్ స్పైర్ అవార్డు కు జోగిపేట సాయి కృష్ణవేణి పాఠశాల విద్యార్థి శ్రీష ఎంపిక

### హర్షం వ్యక్తం చేసిన పాఠశాల యాజమాన్యం

**అందోలు, నవంబర్21, (ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో 2025-26 సంవత్సరానికి గాను ఈ తక్షశిల పాఠశాలలో ఈ నెల 19, 20 తేదీల్లో జరిగిన జిల్లా సైన్స్ ఫెయిర్ లో జోగిపేట పట్టణంలోని సాయి కృష్ణవేణి పాఠశాలకు చెందిన విద్యార్థి శ్రీష పాల్గొని జిల్లా ఇన్స్పైర్ అవార్డు కైవసం చేసుకుంది. విద్యార్థి ప్రదర్శించిన స్మార్ట్ టాయిలెట్ ప్రాజెక్టుకు జిల్లాస్థాయిలో అవార్డుకు ఎంపిక అయింది. ఈ అవార్డును ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, సబ్ కలెక్టర్ మహారథి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ల చేతుల మీదుగా శ్రీష అందుకుంది. తమ పాఠశాల విద్యార్థి శ్రీష మంచం పైనుంచి లేవలేని రోగుల కోసం, వృద్ధుల సౌకర్యార్థం ఇన్నోవేటివ్ గా స్మార్ట్ టాయిలెట్ ను రూపొందించడం, ఆ ప్రాజెక్ట్ జిల్లాస్థాయి అవార్డుకు ఎంపిక కావడం తమకు గర్వకారణంగా ఉందని శిరీష ప్రతిభ పట్ల పాఠశాల కరస్పాండెంట్ ఎన్. నాగరాజు, పాఠశాల డైరెక్టర్లు, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

## స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 21:**
మెదక్ పట్టణంలోని ద్వారకా నగర్ కాలనీలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషా లతో ఉండాలని, పంటలు బాగా పండి రైతులు సభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రభురెడ్డి పద్మ దేవేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మాజీ కౌన్సిలర్ సులోచన ప్రభు రెడ్డి,ఆరేళ్ల గాయత్రి, విశ్వం, భీమరి. కిషోర్, ఆర్కే. శ్రీనివాస్, మాయ. మల్లేశం, నాయకులు లింగా రెడ్డి,జుబెర్ అహ్మద్,కిష్టయ్య, సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి, మార్గం. ఆంజనేయులు,యామి రెడ్డి, మేకల. సాయిలు,స్వామి నాయక్, రంజిత్,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ హుండీ లెక్కింపులో షాకింగ్ ఘటన

### బయటపడ్డ రద్దు చేసిన పాత నోట్లు



**జహీరాబాద్, నవంబర్ 21( ప్రజా జ్యోతి న్యూస్)** ఝరాసంగం: సంగారెడ్డి జిల్లా ఝరాసంగం ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం హుండీ లెక్కింపులో భారత ప్రభుత్వం రద్దు చేసిన పాత నోట్లు దర్శనమిచ్చాయి. స్వామి వారి హుండీ ఆదాయాన్ని ఆలయ అధికారు లు పూజలు నిర్వహించి లెక్కింపు ప్రారం భించారు. 85 రోజులకు గాను రూ.33.66 లక్షల ఆదాయం వచ్చింది. తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు కానుకల రూపంలో స్వామి వారి హుండీలో వేసిన నగదు, నాణేలు లెక్కించారు. భక్తులు సమర్పించిన బంగారు, వెండి ఆభరణాలను తిరిగి హుండీలోనే వేశారు. హుండీ లో భారత ప్రభుత్వం రద్దు చేసిన 3 వెయ్యి రూపాయల నోట్లు, 23 ఐదు వందల నోట్లు కనిపించడంతో లెక్కింపు చేసిన భక్తులు, అధికారులు ఒక్క సారిగా అవాక్కయ్యారు. లెక్కింపులో కామారెడ్డి, హైదరాబాద్ చెందిన రాజరాజేశ్వర సేవా సమితి, భక్తులు, అర్చక సిబ్బంది, భక్తులు హాజరయ్యారు. హుండీ లెక్కింపు పర్యవేక్ష కులుగా ఇన్స్పెక్టర్ రంగారావు, కార్య నిర్వాహణ అధికారి శివరుద్రప్ప, చైర్మన్ చంద్రశేఖర్, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు. ఝరాసంగం ఎస్సై-2 నారాయణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం లభిస్తుందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండల పరిధిలోని భానూరు గ్రామంలో ఆర్కే స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అండర్ 14, అండర్ 17 కబడ్డీ పోటీలను శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. వివిధ క్రీడా పోటీల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు వేదికగా నిలుస్తూ క్రీడాకారులకు అండగా ఉంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐ విజయ్ కృష్ణ, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోపాల్, కార్యక్రమ నిర్వాహకులు రామకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 21 :**
యువత, విద్యార్థులు సహా ప్రతీ ఒక్కరి భవిష్యత్తు బంగారు భవిష్యత్తు కావాలంటే మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో శుక్రవారం డ్రగ్స్ నిర్మూలన అధికారులు పోలీసు సిబ్బందితో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావులు సమావేశం ింంచారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రస్తుతం డ్రగ్స్, మత్తు పదార్థాల వాడకం పెరిగిపోతూ, మహమ్మారి లా సమాజాన్ని , యువతను చెడు మార్గం వైపు నడిపిస్తుందన్నారు.

వీటిని అలవాటు చేసుకోవడం వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు కలుగుతాయనీ,అనేక సందర్భాల్లో మానసిక, శారీరక, సామాజిక పరమైన సమస్యలకు లోను కావాల్సి వస్తుందన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు బానిసగా మారడం వల్ల వారి కుటుంబాలు, దేశ సమాజం ప్రభావితం అవుతుందనీ తెలిపారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మత్తుపదార్థాల వినియోగం వల్ల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాలు చూపుతాయనీ నేర ప్రవర్తన,తో భవిష్యత్తు అవకాశాలను కోల్పోవాల్సి వస్తుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వృత్తి పరంగా, వ్యక్తిగతంగా, ఆరోగ్యంగా అభివృద్ధి చెందాలంటే మంచి అలవాట్లు అలవర్చుకుని, చెడు వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డ్రగ్స్ నిర్మూలన అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ వార్డు రిజర్వేషన్ల కోసం చర్యలు

## కల్హేర్ ఎంపీడీవో మహేశ్వర్ రావు



కల్హే ర్. 21. నవంబర్ ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని అన్ని గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు చర్యలు తీసుకున్నామని కల్హేర్ ఎంపీడీఓ మహేశ్వర్ రావు శుక్రవారం తెలిపారు. నవంబర్ 23న ఉదయం 10 గంటలకు కల్హేర్ మండల పరిషత్. సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీ వార్డ్ ఎన్నికల కోసం లాటరీ పద్ధతిలో రిజర్వేషన్లు ఖరారు చేస్తామని తెలపడం జరిగింది కావున ప్రతి ఒక్క రాజకీయ రాజకీయ నాయకులు సమస్యలు విధి విధానాలను తెలుపగలరని తెలిపారు

# మోర్గి పాఠశాలలో అగ్ని ప్రమాదాల పైన అవగాహన సదసు



**నారాయణఖేడ్ నవంబర్ 21( ప్రజా జ్యోతి)** సంగారెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గం లోనిమోర్గి మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ లో అగ్ని ప్రమాదాల పైన విద్యార్థులకు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీధర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.,... అగ్ని మాదాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని, పాఠశాలల , ఇండ్ల మధ్యలలో చెత్త చెదారం ఉంచకుండా చూసుకోవాలన్నారు. వంట గ్యాస్ పైపులను నిరంతరం పరిశీలిస్తూ ఉండాలని, పైపులు లీకైతున్నట్లు గమనిస్తే కొత్త పైపులు బిగించుకోవాలన్నారు. అగ్నితో ఆటలు ఆడ వద్దన్నారు. అనంతరం మోర్గి ప్రిన్సిపాల్ టి సువర్ణ మాట్లాడుతూ.... అగ్ని ప్రమాదాలపై పూర్తిగా అవగాహన కలిగించుకుంటే ప్రాణాలను కాపాడుకున్నా వారవుతామన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాల వల్ల కానీ, అగ్ని మాపాక ప్రమాదాల వల్ల జరిగే అపాయల నుండి మన తోటి మిత్రులను, ప్రజలను కానీ కాపాడడం ఎలా అనే విషయం పై సుదీర్ఘంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు మంచిగా ఫైర్ సిబ్బంది అవగాహన కల్పించారన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్తులు, నారాయణఖేడ్ అగ్ని మపాక సిబ్బంది, ఫైర్ ఫైటర్స్ ఇస్మాయిల్ ,కనకరాజు,సత్యనారాయణ రెడ్డి, భానుచందర్ ఇతరులు పాల్గొన్నారు.

# మైదానప్రాంత గిరిజనులకు ఎమ్మెల్యే, ఎంపి సీట్లు కేటాయించాలి

## -గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్



**అందోలు, నవంబర్21, (ప్రజాజ్యోతి):** అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో మైదాన ప్రాంత గిరిజనులకు సీట్లు కేటాయించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, సంగారెడ్డి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోవర్ధన్ నాయక్ లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రంలో ఉండే మొత్తం గిరిజనులకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు, బడ్జెట్లు, ఇతర సౌకర్యాలు లభించాలన్నారు. 2014 కంటే ముందు సమైక్యాంధ్రప్రదేశ్ లో గిరిజనులకు రిజర్వేషన్లు 6శాతం లభించేవని, తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తదుపరి పెరిగిన జనాభా ప్రకారం గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు పెరిగడం సంతోషించదగ్గ విషయమే అయినా.. తెలంగాణ రాష్ట్ర గిరిజన జనాభాలో కేవలం మూడు జిల్లాల్లో 2-3 శాతం జనాభా కలిగిన ఏజెన్సీ ప్రాంతాల గిరిజనులకే అసెంబ్లీలో 12, పార్లమెంటులో 2 స్థానాలు కేటాయించి, రాష్ట్ర గిరిజన జనాభాలో 7-8శాతం గిరిజనులు ఉండే ఏడు మైదాన ప్రాంత జిల్లాల గిరిజనులకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో ఒక్క స్థానాన్ని కూడా కేటాయించకుండా ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని ఆరోపించారు. జనాభాలో 70 శాతంగా ఉన్న మైదాన ప్రాంత జిల్లాలు మహబూబ్ నగర్, మెదక్, రంగారెడ్డి, నిజామాబాద్, కరీంనగర్, నల్లగొండ హైదరాబాద్ అసెంబ్లీ పార్లమెంట్ లలో మైదాన ప్రాంత గిరిజనులకు సీట్లు కేటాయించి, మైదాన ప్రాంత గిరిజనులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్, జోగిపేట మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మోహన్ లాల్, మాంజ్య నాయక్, మాజీ ఎంపీటీసీ సుదర్శన్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, సురేష్, లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు జ్ఞానమే సంపద ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి

## చెడును విసర్జించాలి మంచిని వెలిగించాలి గంప గోవర్ధన్




**నారాయణఖేడ్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని జీవన్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణఖేడ్ ఆధ్వర్యం లో ఘనంగా మెగా మెంటల్ వెల్నెస్ ఇంపాక్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, గంప నాగేశ్వరరావు , మోటివేషన్ స్పీకర్స్, లయన్స్ క్లబ్ సభ్యులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి మాట్లాడుతూ..... విద్యార్థులకు జ్ఞానమే సంపద అని మంచి నడవడికతో అక్షరాభ్యాసం నేరుస్తూ లక్ష్యం పెట్టి చదువుకుంటూ తన కాళ్ళ మీద తానే ఎదగడం కాకుండా సమాజానికి సేవ చేసే స్థానానికి ఎదిగినప్పుడే సమాజంలో పదిమంది గౌరవించే లాగా ఎదగాలన్నారు. అనంతరం మాట్లాడుతూ.... మంచి జరగాలంటే చెడును వదిలేయాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావుతెలిపారు. విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత చదువులు చదివి స్థిరపడాలని ఆకాంక్షించారు. చెడు వ్యసనాలను దూరం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, డిఎస్పి వెంకటరెడ్డి, మాస్టర్ ప్రొఫెసర్ స్పీకర్ విశ్వనాథం, ప్రొఫెషనల్ స్పీకర్లు శ్రీపాదరం సుదీర్ సెంటర్ శ్రీధర్ వీరమల్ల సుధీర్ బంధం రావూరి, తదితరులు ప్రోత్సాహక ఉపన్యాసాలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సంగమేశ్వర, ఇంపాక్ట్ బాధ్యులు బి సంతోష్ కుమార్, జ్యోతిలింగం పాల్గొన్నారు.

# చెకుముఖి టాలెంట్ టెస్ట్‌లో విజేత హై స్కూల్ విద్యార్థుల మెరుపు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి



**కల్హే ర్. 21. నవంబర్ట ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన నారాయణఖేడ్ లోని కేంద్రమైన జుజాల్పూర్ పట్టణంలోని ఈ తక్షిలా స్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ సంబరాల్లో భాగంగా జరిగిన చెకుముఖి టెలెంట్ టెస్ట్లో నారాయణఖేడ్ పట్టణంలోని విజేత హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా 8వ తరగతి శివాని, 9వ తరగతి అర్పనా, 10వ తరగతి అరవింద్ రెడ్డి మండల స్థాయి రెంవ విజేతలుగా నిలవడం హర్షనీయమని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. విద్యార్థుల ప్రతిభ, గురువుల మార్గదర్శకత, తల్లిదండ్రుల సహకారం, సమయం స్ఫూర్తి సమయపాలన పట్టుదలతోనే ఈ విజయానికి కారణమని, విజేతలందరికీ విజయ అభినందనలు తెలియజేశారు.




## షూటింగ్ విజేతలకు కలెక్టర్ అభినందనలు

**సంగారెడ్డి, నవంబర్ 21, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** భద్రాద్రి జిల్లాలో జరిగిన %ూ+ఖీ% .క్రీడా పోటీల్లో భాగంగా నిర్వహించిన రైఫిల్ షూటింగ్ పోటీలో సంగారెడ్డి టీం సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో భద్రాది కొత్తగూడెం రాష్ట్రస్థాయి తుపాకీ షూటింగ్ అండర్-14, 17 విభా గాల్లో బాల, బాలికలు పోటీలు నిర్వహించారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి వచ్చిన విద్యా ర్థులు షూటింగ్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తుపాకీతో గురిని పేల్చారు. రైఫిల్ షూటింగ్ కోచ్ శశ్వంత్ ఆధ్వర్యంలో విద్యార్థులు బహుమతులు గెలుపు పొందారని తెలిపారు. జాతీయ స్థాయిలో జిల్లా టీం ప్రాతినిధ్యం వహించేలా కృషి చేస్తామని షూటింగ్ జిల్లా కార్యదర్శి శేశ్వంత్ తెలిపారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ చేతులమీదుగా సర్టిఫికెట్లు పట్నం శెట్టి సాయి చరణ్ టీం అందుకున్నారు

## యువరైతు ఆత్మహత్య.

**కల్హ్ ర్. 21.నవంబర్. ప్రజా జ్యోతి..**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హ్ ర్ లోని. దేవుని పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రత్నం నాయక్ తాండకు చెందినరామవత్ అంబ్రయా నాయక్ తండ్రి ఇట్య నాయక్, 42. నివాసం. రత్నా నాయక్ తండా, కాల్వని కుంట తండా జి. పి అను అతను అతనికి మరియు దేవునిపల్లి గ్రామస్తులైన పద్మ సంగయ్య సరిహద్దులోని దేవునిపల్లి గ్రామ శివారులో సర్వేనెంబర్ 232లో ఉన్న భూమి విషయంలో కోర్టు కేసు ఉన్నది, ఇరు వర్గాలు కోర్టుకు హాజరవుతున్నారు అయితే రామవత్ అంబ్రయా నాయక్ తనకు భూమి వస్తుందో రాదో అని మనోవేదనకు గురి అయి తన యొక్క వ్యవసాయ పొలంలో వేప చెట్టుకు ఉరివేసుకొని చనిపోయినాడు అతని భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు తెలిపారు చేసి విచారణ జరుగుతున్నట్లు తెలిపారు



# భూములు కోల్పోతున్నాం న్యాయం చేయండి

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను కలిసిన రైతులు.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మునిదేవునిపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 92లో టీజీఐఐసి ద్వారా పరిశ్రమ ఏర్పాటు కారణంగా భూములు కోల్పోతున్న రైతులకు తగిన పరిహారం ఇవ్వాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ని భూ బాధితులు కలిశారు. పేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ను కలిసి వినతి పత్రం అందజేశారు.పరిశ్రమల లో కోల్పోతున్న భూముల మీదనే కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, భూములు తీసుకుంటే కొన్ని కుటుంబాలు రోడ్డున పడతాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెల్లారు.భూములు కోల్పోతున్న వారికి పరిహారం తెలియజేసిన తరువాతే భూమిని సర్వే చేయాలని తెలిపారు.ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలని,అలాగే ఒక ప్లాట్ ఇవ్వాలని ,సాగులో ఉన్న భూమికి సాధనంగా పరిహారం చెల్లించాలని తెలిపారు.ఎట్టి పరిస్థితుల్లో కెమికల్ కంపెనీలు ఏర్పాటు చెయ్యోదని తెలిపారు.ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ పరిశ్రమలో కోల్పోతున్న భూములు పూర్తిగా సాగు చేస్తున్నటువంటి భూములని, వారికి సరైన పరిహారం చెల్లించకుంటే వారి కుటుంబాలు రోడ్డున పడతాయని కలెక్టర్ కు వివరించినట్లు ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.గ్రీన్,ఆరెంజ్ లో ఉన్నందున కెమికల్ పరిశ్రమలు ఏర్పాటు చేయమని ఎమ్మెల్యే కు కలెక్టర్ తెలిపినట్లు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు.స్థానికులు ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా కృషి చేస్తామని చెప్పారు.కార్యక్రమంలో కొండాపూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ రంచంద్రయ్య, రైతులు ఉన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధంగా కల్పించాలి

## బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం
## జిల్లా బిసి జేఏసీ చైర్మన్ శ్రీ ప్రభు గౌడ్



**సంగారెడ్డి , నవంబర్ 21 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద బీసీ సంఘం జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. గేటు ముందు బైఠాయించి బీసీలకు న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ ప్రభుత్వానికి దర్శన తెలిపారు . అనంతరం జేఏసి నాయకులందరూ కలిసి అడిషనల్ కలెక్టర్ కి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ ప్రభు గౌడ్ మాట్లాడుతూ బీసీలకు రాజకీయంగా మరియు విద్యాపరంగా చట్టసభలలో ఉద్యోగపరంగా 42 శాతం రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ కల్పిస్తూ రేపు జరగబోయే స్థానిక సంస్థల, పంచాయతీ ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కచ్చితంగా కల్పించని డిమాండ్ చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని అన్నారు . లేనిపక్షంలో జెసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు .

ఈ కార్యక్రమంలో జేఏసీ ముఖ్య సలహాదారులు వై అశోక్ కుమార్, వైస్ చైర్మన్ కుమ్మరి సాయిలు వర్కింగ్ వర్కింగ్ చైర్మన్ గోకుల్ కృష్ణ మహిళా కన్వీనర్ లక్ష్మి మరియు కోకన్వీనర్లు సుధాకర్ గౌడ్ , సుదర్శన్ గౌడ్ తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు సాయి భాష, విశ్వపతి, సాయి, చారి, రమేష్, యాదవ్, నాగరాణి, మంజుల గౌడ్, మంగ గౌడ్, మానస , లత , శ్రుతి గౌడ్, అరుణ,ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన న్యాయపోరాటంతో పదవీ కాలం పొడిగింపు'

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి.

**కల్హ్ ర్. 21. నవంబర్ ప్రజా జ్యోతి.**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలం కృష్ణాపూర్ వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ పదవీ కాలం కోర్టు ద్వారా పొడిగింపు సాధించడంపై ఛైర్మన్ కృష్ణ గౌడ్ ను శుక్రవారం ఖానాపూర్లోని నివాసంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అభినందించి సత్కరించారు. నియోజకవర్గంలోని అన్ని సొసైటీల పదవీకాలం పొడిగించి, కేవలం బి. ఆర్. ఎస్ పార్టీకి చెందిన కృష్ణాపూర్, బాచేపల్లి సొసైటీ ఛైర్మన్ల పదవి కాలం పాలకులు



పొడిగించకపోవడంతో ఛైర్మన్లు న్యాయ పోరాటం చేసి సాధించారని చెప్పారు. ప్రజలు మంచిని చెడును గ్రహిస్తున్నారని ప్రజల పక్షాన న్యాయపోరాటం ఉంటుందని . నేటి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో రకాల హామీలను కుప్పించి ఏది కూడా నెరవేర్చని పరిస్థితుల్లో ఉందని కావున కార్యకర్తలు ప్రజలు నిరాశ చెందకూడదు తెలిపారు



**చెరుకు మద్దతు ధర (టన్నుకు 500 రూపాయల బోనస్) గురించి లి సిడిసి చైర్మన్ కి వినతిపత్రం అందించిన రైతులు**

**జహీరాబాద్ సెప్టెంబర్ 21( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలోని సిడిసి కార్యాలయంలో చెరుకు రైతులు వారికి కావాల్సిన గిట్టుబాటు ధర మరియు అన్ని పంటల కు ప్రభుత్వం అందిస్తున్న 500 రూపాయల బోనస్ ను చెరుకు పంటకు కుడా (టన్నుకు 500 రూపా యలు) అందించేలా ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లి కృషి చెయ్యాలని స్థానిక జహీరాబాద్ సిడిసి కార్యాలయంలో జహీరాబాద్ చెరుకు రైతులు సిడిసి చైర్మన్ మహ్మద్ అబ్దుల్ ముబీన్ కి వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన సిడిసి చైర్మన్ ముబీన్ మాట్లాడుతూ జిల్లా మంత్రి వర్యులు, సంభంధిత శాఖ మంత్రివర్యులు, సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి,రైతులు శ్రీకాంత్ రెడ్డి,బిల్లిపురం మాధవ రెడ్డి, కొండల్ రెడ్డి, నర్సింహులు, గోవర్ధన్ రెడ్డి, భీమయ్య, మొహిజోద్దిన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి చేతుల మీదుగా చెక్కులు పంపిణి.. తహసీల్దార్ శ్రీనివాస్ చారి



**కొల్చారం (ప్రజాజ్యోతి) నవంబర్ 21** :నర్సాపూర్ పట్టణం లోని సాయికృష్ణ ఫంక్షన్ హాల్ శనివారం మధ్యాహ్నం జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి చేయనున్నట్టు మండల తహసీల్దార్ శ్రీనివాస్ చారి తెలిపారు. కావున మంజూరైనా 62 మంది లబ్ధిదారులు చేరుకొని చెక్కులను అందుకోవాలని అయన కోరారు.

## నేడు నర్సాపూర్ కు జిల్లా ఇన్చార్జి మంత్రి రాక

**మండల అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్**



కొల్చారం (ప్రజాజ్యోతి) నవంబర్ 21: నర్సాపూర్ పట్టణంలో శ్రీ సాయి కృష్ణ గార్డెన్ లో శనివారం మధ్యాహ్నం నిర్వహించనున్న చెక్కులు, చీరలు పంపిణీ కార్యక్రమానికి మెదక్ జిల్లా ఇన్చారి మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల విచ్చేస్తున్నట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్ తెలిపారు. కొల్చారం మండలానికి మంజూరైన 62 కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులును మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.అలాగే మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఉంటుందని నర్సాపూర్ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి తెలిపినట్టు పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు , చెక్కులు మంజూరైన లబ్ధిదారులను తీసుకురావాలని మల్లేష్ గౌడ్ తెలిపారు.

# పొగ మంచుల్లో ప్రయాణం ప్రమాదకరం

## యాక్సిడెంట్లు జరిగే అవకాశం

## పరిమితవేగంతో ప్రాణాలకు రక్షణ.సిఐ సుమన్ కుమార్.






**కొండాపూర్ ప్రజా జ్యోతి**
ఉదయం పొగ మంచుల్లో ప్రయాణం ప్రమాదకరమని కొండాపూర్ సిఐ సుమన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శీతాకాలంలో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి చేరి, పొగమంచు దట్టంగా కమ్ముకొని రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితులు ఏర్పడుతాయని, ఈ సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు. వాహనాల నుంచి వెలువడే పొగ కారణంగా మంచు మరింత దట్టంగా మారి, ఉదయం 8.00 గంటల వరకూ రోడ్డు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ఈ సమయాల్లో ప్రయాణం ప్రమాదకరంగా మారే అవకాశం ఉంటుందని అన్నారు. వాహనాలకు లైట్లు వేసుకున్నా.. కొంత దూరంలో ఉన్న వాహనాలు కూడా దగ్గరకు వచ్చే వరకు కనిపించవని, వేగంగా ప్రయాణిస్తే యాక్సిడెంట్లు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. పరిమిత వేగంతో ప్రయాణిస్తే ప్రమాదాలు జరగకుండా నివారించుకునే అవకాశం ఉంటుందని, అధిక వేగంతో ప్రయాణిస్తూ.. సడన్ బ్రేక్ వేయడం వల్ల బోల్తా పడడం, ఇతర వాహనాలను ఢీకొట్టడం వంటి ప్రమాదాలు జరుగుతాయని, తక్కువ స్పీడ్‌లో ఉంటే ఎదురుగా వచ్చే వాహనాన్ని గుర్తించి అప్రమత్తంగా ఉండే అవకాశం ఉంటుందని సిఐ సూచించారు. చలికాలంలో వాహనాలు నడుపేటప్పుడు హెడ్‌లైట్లు, ఇండికేటర్లు తప్పనిసరిగా ఆన్‌లో ఉంచాలని, అత్యవసరమైతే తప్ప, రాత్రులలో, పొగమంచు తీవ్రంగా ఉన్న సమయాల్లో ప్రయాణాలు చేయకుండా ఉండాలని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సెట్ బెల్ట్ ధరించవలసిందిగా సూచించారు. ముఖ్యంగా రైతులు వరి ధాన్యం కుప్పలను రోడ్లపై ఆరబెట్టకూడదని ఎస్పీ గారు హెచ్చరించారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం ప్రమాదాలకు దారితీస్తుందని, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతారని, దీనివల్ల ప్రమాదాలు జరిగితే సంబంధిత రైతులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. కొండాపూర్ సిఐ సుమన్ కుమార్ కావున రైతులు ధాన్యం కుప్పలను రహదారులపై పోవకుండా, కల్లాలను లేదా ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని కొండాపూర్ సిఐ సుమన్ కుమార్ సూచించారు.

# ఆపత్కాలంలో ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ ఎఫ్)

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం. ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్ సెప్టెంబర్ 21( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి నివాసంలో శుక్రవారం జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన 13 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధి దారులకు సీఎం రిలీఫ్ ఫండ్(సీఎంఆర్ ఎఫ్) చెక్కులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుం దన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయ కత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటు లోకి తీసుకువచ్చిందని వివరించారు. ఈ సహాయ నిధి చెక్కుల మంజూరు కై కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ కి, సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి కీ,డా??సిద్దం. ఉజ్వల్ రెడ్డి కు చెక్కులు పొందిన లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ భీమయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తాని, మాజీ వైస్ యం.పి. పి.రాములు, సిడిసి డైరెక్టర్లు మల్లారెడ్డి, బాణోత్ చందర్, మాజీసొసైటి మల్లికార్జున్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధనసిరి శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రంగా అరుణ్ కుమార్, జహీర్ అరబ్బీ, మాజీ యంపిటిసి లు %ు%మాజీ సర్పంచ్ లు ఖాసింపూర్ రాజు, జగన్మోహన్, తూంకుట రాజు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ. నాగిరెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ నథానెయల్, జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ బబ్లూ, జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ న్యాల్కల్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, యన్.యస్. యూఐ అసెంబ్లీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్టీ సెల్ కో ఆర్డినేటర్ రాజు నాయక్, మల్లి కార్జున్, జుబేర్ పటేల్, నర్సింహా యాదవ్, నిజాం, ముస్తఫా, సిద్దా రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ ఎన్నికల కోసం సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్

### ఏంపిడీవోలు లతో వీడియో కాన్ఫరెన్స్

**సంగారెడ్డి , నవంబర్ 21 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:-**

పంచాయతీ ఎన్నికల కోసం అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్ నుండి జిల్లాలోని ఎంపీడీవోలు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడారు. స్టేజ్ వన్, స్టేజ్ టు రిటర్నింగ్ అధికారుల నియామకం శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలు, తిరిగి ఎన్నికల నిర్వహణ తర్వాత ఎన్నికల సామాగ్రి స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని అధికారుల ఆదేశించారు. అలాగే బీసీ రిజర్వేషన్ విషయంలో బీసీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరించి చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఓటరు జాబితాలో అభ్యంతరాలపై ఫిర్యాదులను స్వీకరించి, షెడ్యూల్ ప్రకారం తుది జాబితా ప్రకటించాలని పేర్కొన్నారు . ప్రశాంత వాతావరణంలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరిగేలా అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ డి పి ఓ సాయి బాబా , ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు .

## తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మాజీ ఎం బీబీపాటిల్ ఎంపిక పట్ల అరుణ్ రాజ్ శేరికర్ హర్షం

**నారాయణఖేడ్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి)**

జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం పట్ల సంగారెడ్డి జిల్లాలోని బీజేపీ నాయకులు, సంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి అరుణ్ రాజ్ శేరికార్, ఇతరత్రా నాయకులు హర్షం వ్యక్తం చేశారు హర్షంవ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్లోని బీబీ పాటిల్ నివాసంలో ఆయనను కలుసుకొని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# సత్యసాయి సేవలు అమోఘం

### వెల్లి విరిసిన సేవా భావంతో సత్య సాయి సేవా సంస్థ ముందుకు

### సత్యసాయి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చలి నుంచి రక్షణగా బ్లాంకెట్స్ , రగ్గుల పంపిణీ

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలతో ముందుకు రావాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్( ప్రజాజ్యోతి) నవంబర్ 21:**

ప్రభుత్వ విద్యార్థుల సంక్షేమ కోసం సత్యసాయి ట్రస్ట్ సేవా దృక్పథం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.కలెక్టరేట్ శుక్రవారం కార్యాలయంలో సత్యసాయి సేవా సమితి మెదక్ వారు కలెక్టర్ కార్యాలం లో పనిచేసే హౌస్ కీపింగ్ చిరు మహిళా ఉద్యోగులకు,చీరలు ,ప్రభుత్వ విద్యార్థుల సంక్షేమం కోసం చలి నుండి రక్షణగా రగ్గులు, బ్లాంకెట్స్ జిల్లా కలెక్టర్ వారికి అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సత్య సాయి శత వర్ష జయంతి వేడుకల సందర్భంగా విద్యార్థుల సంక్షేమం కోసం సత్యసాయి సేవా మెదక్ వారు సేవా భావంతో చీరలు ,దుప్పట్లు , రగ్గులు అందించారని, ఏ పాఠశాలలో అయితే అవసరం ఉన్నావో ఆ పాఠశాల విద్యార్థులకు అవసరమయ్యే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా స్థలాల జిల్లా అధ్యక్షులు శిరిగ ప్రభాకర్,బాధ్యులు నగేష్, సత్యనారాయణ, అగ్య,మనస్విత, ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాను నిలిపివేయాలి

### మెదక్ నుండి హైదరాబాద్ కు టిప్పర్ల ద్వారా తరలిస్తున్న ఇసుక రవాణా పై చర్యలు తీసుకోవాలి.

### లేనిచో బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం చేస్తాం.

### మెదక్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి



మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 21 : మెదక్ నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల నుండి మరియు మెదక్ మండలం సంగాయిగూడ తండా హల్దీ వాగు నుండి గత నెల రోజులుగా రాత్రిపగలు హిటాచి సహాయంతో టిప్పర్ల ద్వారా హైదరాబాదు, జహీరాబాద్,బీదర్ నగరాల కు ఇసుక అక్రమంగా తరలించి అమ్ముకుంటున్నారు,వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి ,మెదక్ పట్టణ , మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ రాజ్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల అండ దండలతో మెదక్ ప్రాంతం నుండి హైదరాబాద్, జహీరాబాద్ బీదర్ నగరాలకు సంగాయిగూడ తండా, హల్దీ వాగు నుండి హిటాచి సహాయంతో గత నెల రోజులుగా టిప్పర్ల ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తు న్నారని అన్నారు. పోలీసులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ప్రశ్నిచారు. ప్రతిపక్ష నాయకుల పైన కేసులు పెట్టడం భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు. కానీ ఈ అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై పోలీసులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు దొరకని ఇసుక అక్రమంగా హైదరాబాద్కు ఎలా తరలిస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే అక్రమంగా ఇసుక దందా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి, లేనిచో బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు. పోలీసులు శుక్రవారం పాత ఎస్పీ కార్యాలయం దగ్గర వెహికిలు చెకింగ్ నిర్వహించారు, సాధారణ ప్రయాణికుల కార్ లు , ద్విచక్ర వాహనాలు ఆపారు కానీ ఇసుక తరలిస్తున్న టిప్పర్లను మాత్రమే ఆపలేరని అన్నారు. మెదక్ నుండి ఇలా అక్రమంగా ఇసుక తరలిపోతే మెదక్ ప్రాంత ప్రజలకు తీవ్రత నష్టం జరుగుతుందని అన్నారు. ఈ విషయంలో వెంటనే మెదక్ ఎస్పీ ,కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.లేనిచో బిఆర్ఎస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు విశ్వం, భీమరి.కిషోర్ ఆర్కే.శ్రీనివాస్, మాయ.మల్లేశం, మెదక్ మండల మాజీ వైస్ ఎంపీపీ మార్గం. ఆంజనేయులు, నాయకులు కొత్తపల్లి కిష్టయ్య,గట్టయ్య, యాదగిరి, లింగా రెడ్డి, ప్రభాకర్, జుబెర్ అహ్మద్, మేకల సాయిలు,యామి రెడ్డి,సాప. సాయిలు, స్వామి నాయక్, రంజిత్, లద్దు, చంద్ పాషా తదితరులు ఉన్నారు.